సంక్షిప్తంగా..

■ **ముగిసిన స్మారక క్రికెట్ టోర్నమెంట్..** సిరికొండ, ఏప్రిల్ 4 : మండల కేంద్రంలోని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లిపురం శేఖర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. టోర్నీలో మొత్తం 60 జట్లు పాల్గొనగా, గురువారం నిర్వహించిన ఫైనల్‌లో నిజామాబాద్, సిరికొండ జట్లు తలపడ్డాయి. సిరికొండ జట్టు విజేతగా నిలువగా రూ.20వేల నగదు బహుమతిని అందజేశారు.

■ **నూతన కార్యవర్గం ఎన్నిక..** డిచ్‌పల్లి, ఏప్రిల్ 4: తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఎన్నికలను గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా ఏ పున్నయ్య, ఉపాధ్యక్షులుగా ఎం సత్యనారాయణ రెడ్డి, రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా ఎన్ మోహన్ బాబు, సహాయ కార్యదర్శులుగా బాలకిషన్, నీలిమా, కోశాధికారిగా డాక్టర్ నాగరాజు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు వివేక్, అశోక్‌వర్ధన్‌రెడ్డి, పరిశీలకురాలు కిరణ్మయి తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను రిజిస్ట్రార్ అభినందించారు.

■ **అనాథ శవానికి అంత్యక్రియలు..** డిచ్‌పల్లి, ఏప్రిల్ 4: మండలంలోని నడ్పల్లి పంచాయతీ పరిధిలో ఎన్‌హెచ్-44 పక్కన మృతిచెందిన ఓ అనాథ శవానికి స్థానికుల సహకారంతో గురువారం అంత్యక్రియలు నిర్వహించామని ఎస్సై తెలిపారు.

■ **తాగునీటి సమస్యపై ఆరా..** సారంగాపూర్, ఏప్రిల్ 4 : రూరల్ మండలంలోని రామ్‌నగర్ గ్రామంలో ఎంపీడీవో మల్లేశ్, ఎంపీవో మధురిమ, పంచాయతీ కార్యదర్శి సౌమ్య గురువారం ఇంటింటా తిరిగి తాగునీటి సమస్యపై ఆరా తీశారు. అనంతరం అధికారులు నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా శ్రద్ధ కనబర్చాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

■ **తాళం వేసిన ఇంట్లో చోరీ..** చందూర్, ఏప్రిల్ 4 : మండల కేంద్రంలోని ఓ తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిందని ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన రాములు బుధవారం జలాల్‌పూర్‌లో వెల్డింగ్ పనికి, ఆయన భార్య బాన్సువాడ ఆర్టీసీ డిపోలో డ్యూటీకి వెళ్లింది. రాత్రి తిరిగి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని సీఐ జయేశ్ రెడ్డి, ఎస్సై కృష్ణ కుమార్ పరిశీలించి వివరాలు సేకరించారు. మూడు తులాల బంగారం, రూ. 30 వేల నగదు పోయినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

■ **15 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు..** వినాయక్‌నగర్, ఏప్రిల్ 4: నగర ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 15 మంది పట్టుబడినట్లు ఏసీపీ నారాయణ, సీఐ వెంకటనారాయణ తెలిపారు. వారిని మార్నింగ్ కోర్టులో ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ ఇద్దరికి రెండురోజుల జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. మిగితా 13 మందికి మొత్తం రూ.15,700 జరిమానా విధించారని ఏసీపీ, సీఐ వెల్లడించారు.

వడ్ల డబ్బులు సకాలంలో జమయ్యేలా చూడాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

■ **అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్**

కంఠేశ్వర్, ఏప్రిల్ 4: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్ ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్‌లో ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో గురువారం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ధాన్యం సేకరించిన వెంటనే ట్యాబ్ అప్‌రేటర్లు రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రైతుల శ్రేయస్సుని దృష్టిలో ఉంచుకుని పని చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీవో సాయాగౌడ్, డీసీవో చంద్రప్రకాశ్, సివిల్ సప్లయిస్ అధికారి జగదీశ్వర్, డీపీఎం సాయిలు, ఏపీఎం గంగాధర్ పాల్గొన్నారు.

వివేకానంద విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

కోటగిరి, ఏప్రిల్ 4: మండల కేంద్రంలోని రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద కాంస్య విగ్రహం ఏర్పాటు కోసం గురువారం భూమిపూజ చేశారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ రామకృష్ణ మఠం బాధ్యుడు పూజనానంద స్వామీజీతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న పూజనానంద స్వామీజీ

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

చందూర్, ఏప్రిల్ 4 : ఎంపీపీ లావణ్యా రాంరెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. సమావేశానికి కొందరు అధికారులు డుమ్మా కొట్టగా, అభివృద్ధి పనులపై అవగాహన లేని పలువురు ఇన్‌చార్జీలు హాజరుకావడంపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శాంత మాట్లాడుతూ.. రేషన్ కార్డుల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, కల్యాణలక్ష్మి చెక్కులు ప్రాసెస్‌లో ఉన్నట్లు చెప్పారు. సమావేశంలో ఎంపీవో తారాచంద్, ఎంఈవో శాంత కుమారి, ఎంపీటీసీ శ్యామ్ రావు, విండో చైర్మన్ అశోక్ పాల్గొన్నారు.

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 4 : నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతానికి చెందిన ఎస్‌బీఐ ఖాతాదారుడు పవార్ గజేందర్ మృతిచెందడంతో హోమ్‌లోన్ ఇన్సూరెన్స్ స్కీం కింద రూ.62లక్షల 44వేల 904 మంజూరయ్యాయి. సంబంధిత డెత్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ చెక్కును నామినీ అయిన రాధికకు రీజినల్ మేనేజర్ మాన్యం శ్రీకాంత్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ చరణ్, రవి, గణేశ్, శీతల్ పాల్గొన్నారు.

మూల్యాంకనం సిబ్బంది నేడు రిపోర్టు చేయాలి

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 4: ఎస్సెస్సీ మూల్యాంకనం కోసం స్పెషల్ అసిస్టెంట్స్‌గా నియమితులైనవారు తప్పకుండా నేడు (శుక్రవారం) ఉదయం 8 గంటలలోగా సెంటర్‌లో రిపోర్టు చేయాలని డీఈవో ఎన్‌వీ దుర్గాప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో ఆదేశించారు. లేదంటే యాక్ట్ 25/1997 కింద శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి నోటీసు లేకుండా విధుల నుంచి తొలగిస్తామని పేర్కొన్నారు.

నేడు బాలసాహిత్య వేదిక

సుభాష్‌నగర్, ఏప్రిల్ 4 : పాఠశాల స్థాయి విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని సీతారాంనగర్ కాలనీలో ఉన్న కాసర్ల నరేశ్‌రావు గ్రంథాలయంలో శుక్రవారం సాయంత్రం 4గంటలకు బాల సాహిత్య వేదిక నిర్వహించనున్నట్లు సమన్వయకర్త ప్రవీణ్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లలకు సాహిత్యంపై ఆసక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలని కోరారు.

7న వేదగణితంపై అవగాహన సదస్సు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 4: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు వేద గణితంపై ఈ నెల 7న దిక్సూచి- 2.0 పేరిట అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. నగరంలోని కిషన్‌గంజ్ ఆర్యవైశ్య సంఘంలో సదస్సు ఉంటుందని విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

నిర్వాహకుడితోపాటు ఇద్దరు విటుల అరెస్టు

వినాయక్‌నగర్, ఏప్రిల్ 4: నగరంలోని ఐదో ఠాణా పరిధిలోని ఓ వ్యభిచార గృహంపై పోలీసులు దాడిచేసి నిర్వాహకుడితో పాటు ఇద్దరు విటులను అరెస్టు చేశారు. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాంనగర్ కాలనీలోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం అందడంతో పోలీసులు దాడిచేశారు. నిర్వాహకుడితో ఇద్దరు విటులను అదుపులోకి తీసుకున్నారు. ఐదుగురు మహిళలను సఖి సెంటర్‌కు తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

చిల్డ్రన్స్ డాక్టర్‌పై ఫిర్యాదు

వినాయక్‌నగర్, ఏప్రిల్ 4: నగరంలోని ఓ ప్రైవైటు దవాఖాన వైద్యుడిపై ధర్పల్లి మండలానికి చెందిన భద్రాద్రి గురువారం ఫిర్యాదు చేశాడు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితుడు తన పది నెలల కుమారుడిని నెలక్రితం చికిత్స కోసం తీసుకెళ్లగా వైద్యం వికటించి మృతి చెందినట్లు తెలిపారు. కాలం చెల్లిన మందులు ఇవ్వడంతోనే తన కొడుకు చనిపోయాడని భద్రాద్రి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

అవమాన భారంతో యువకుడి ఆత్మహత్య

భార్య, ఆమె కుటుంబీకులపై కేసు నమోదు

వినాయక్‌నగర్, ఏప్రిల్ 4: అవమాన భారంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడగా అందుకు కారణమైన భార్య, ఆమె కుటుంబ సభ్యులపై కేసు నమోదైంది. నాల్గో ఠాణా ఎస్సై సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్‌కు చెందిన రాథోడ్ రమేశ్, నిజామాబాద్‌కు చెందిన భార్గవి పదేండ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు సంతానం కాగా, ప్రస్తుతం నగరంలోని రోటరీనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. రమేశ్‌కు అప్పులు కావడంతో ఆయన భార్యతోపాటు బావమరిది బాలకృష్ణ ఇటీవల తీవ్రంగా అవమానించారు. వారి వేధింపులు భరించలేక రమేశ్ గురువారం తెల్లవారు జామున ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి అన్న రవి ఫిర్యాదు మేరకు భార్య భార్గవితో పాటు ఆమె కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఈద్గా వద్ద ముస్లిం మతపెద్దలతో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

ఈద్గా పనులను పరిశీలించిన పోచారం

రుద్రూర్, ఏప్రిల్ 4: మండల కేంద్రంలో కొనసాగుతున్న ఈద్గా పనులను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కబ్రస్థాన్ అభివృద్ధికి సహకరించాలని ముస్లింలు కోరగా.. పోచారం సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట జడ్పీటీసీ నారోజీ గంగారాం, విండో చైర్మన్ సంజీవ్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు సంగయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తొట్ల గంగారాం, నాగేందర్, వార్డు సభ్యులు సుబానీ, జమీల్, జలీల్, దస్తగిరి తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపిక

ధర్పల్లి, ఏప్రిల్ 4: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. అస్తిత్వం కోల్పోయిన చిందు కళారూపంపై విద్యార్థులు ప్రజంటేషన్ ఇచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 15 ప్రాజెక్టులను ఎంపికచేయగా, అందులో పర్యవేక్షకుడు బి.మహిపాల్ ఆధ్వర్యంలో ధర్పల్లి కళాశాల విద్యార్థులు శ్రీయ, మైథిలి, అర్చన, ఐశ్వర్య, శివాత్మిక, ప్రవీణ రూపొందించిన ప్రాజెక్టు ఉండడం సంతోషకరమని అన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రత: సీపీ

వినాయక్‌నగర్, ఏప్రిల్ 4: జిల్లాలో ఈ నెల 7న నిర్వహించనున్న టీఎస్ మోడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత కల్పించనున్నట్లు సీపీ కల్మేశ్వర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 14 సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించకుండా ఏసీపీలు పర్యవేక్షించాలని ఆదేశించారు.

'కాంగ్రెస్‌వి దిక్కుమాలిన గ్యారంటీలు'

వినాయక్‌నగర్, ఏప్రిల్ 4: కాంగ్రెస్‌వి దిక్కుమాలిన ఆరు గ్యారంటీలను, వాళ్లలాంటి తప్పుడు హామీలను బీజేపీ ఇవ్వలేదని ఆ పార్టీ ఫ్లోర్ లీడర్ ప్రవంతిరెడ్డి అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు పసుపు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మీరు నాలుగేండ్లుగా ఎమ్మెల్సీ పదవిలో ఉండి ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకు ఏం చేశారో చెప్పాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని ప్రశ్నించారు. అంకుల్.. మీకు, మీ కాంగ్రెస్ పార్టీకి వయస్సు అయిపోయిందంటూ ఎద్దేవా చేశారు. రిటైర్మెంట్ తీసుకోవాలని హితవు పలికారు.

మాట్లాడుతున్న బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రవంతిరెడ్డి

మాక్లూర్‌లో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయంలో గురువారం విగ్రహ, శిఖర, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామి నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేశ్‌గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు, వినయ్‌రెడ్డి, మేయర్ నీతూ కిరణ్, ఆలయ కమిటీ, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు. - మాక్లూర్, ఏప్రిల్ 4

PUBLIC NOTICE TO WHOM SO EVER

This is to inform the General Public and all Financial Institutions that Smt. Dasari Sagarika W/o. Dasari Sanjeev R/o. H.No. 1-1-370/8/D, Shirdi Saikrupa Nagar, Vinayaka Nagar, Nizamabad, she had purchased below mentioned scheduled property through Regd. Sale Deed No. 9467/2023, Dated: 10-10-2023 at SRO Nizamabad from 1). Sri Dasari Anil S/o Dasari Dasharath and 2). Smt. Dasari Lalitha W/o. Dasari Dasharath. and at the time of purchase her vendors had handed over the Certified Copies of Original Link Documents Regd. Cancellation Deed Document No. 4981/2013, Dated: 19-08-2013 and AGPA Document No. 3721/2007, Dated: 26-03-2007 at SRO Nizamabad and but her vendor Sri Dasari Anil S/o. Dasari Dasharath was travelling from house Phulong to Xerox Centre at near to his residence by his vehicle and her vendor had that lost the above said Original Link document Regd. Cancellation Deed Document No. 4981/2013, Dated: 19-08-2013 and AGPA Document No. 3721/2007, Dated: 26-03-2007 at SRO Nizamabad and her vendor could not trace the same despite her best efforts. Later on she (Smt. Dasari Sagarika W/o. Dasari Sanjeev) is going to mortgage said property by depositing of title deeds infavour of **REPCO HOUSING FINANCE LTD., NIZAMABAD BRANCH**, by raising the loan, if any body is having any objections on that schedule property, he/she/they will submits the written objections along with legalized documents within (8) days from the date of this publication. If any objections will not be received from anybody within the stipulated period the **REPCO HOUSING FINANCE LTD., NIZAMABAD BRANCH,** will believed that she is the owner of said property and will create the mortgage loan by depositing of the said property infavour of the said company to her/them.

SCHEDULE OF THE PROPRETY :

All that the piece and parcel of the Existing R.C.C. Roofed House with Open Place< bearing Municipal No. 1-1-370/8/d, constructed on Open Plot No. 48, Lies in Survey Nos. 359 & 360/A of Nizamabad shivar, admeasuring 122.22 Square yards or 102.17 Square meters, and RCC Roofed Plinth Area: 700.00 Sft., Situated in Ward No. (1) Block No. (1) at Saikrupa Nagar, Vinayaka Nagar, Nizamabad within the Municipal Corporation Limits of Nizamabad.

BOUNDED BY: NORTH : Plot No. (48/1), **SOUTH:** 20'-0" Wide Road, **EAST :** 40'-0" Wide Road, **WEST:** House on Plot No. (49) With the permission of REPCO HOUSING FINANCE LTD., NIZAMABAD BRANCH.

Sd/- PARSI NARENDER, ADVOCATE,
NZB 79014-56294

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముప్కాల్, ఏప్రిల్ 4: మండలంలోని రెంజర్ల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయాధికారి రాజ్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రెంజర్ల సొసైటీ ద్వారా క్లస్టర్ రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. 'ఏ' గ్రేడ్ క్వింటాలు ధర రూ.2,203, 'బీ' గ్రేడ్‌కు రూ.2,183 ధరను ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ కె.గంగాధర్, సిబ్బంది సాగర్, ప్రవీణ్‌కుమార్, వినయ్‌కుమార్, భూమేశ్వర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏవో రాజ్‌కుమార్

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇందల్వాయి, ఏప్రిల్ 4: మండలంలోని చాంద్రాయన్‌పల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వీడీసీ సభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో రైతులు గంగారెడ్డి, రఘు, గంగాధర్, శ్రీధర్, సొసైటీ సిబ్బంది రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

75 మందికి కంటి పరీక్షలు

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బోధన్, ఏప్రిల్ 4: బోధన్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో గురువారం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 11గంటల నుంచి హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ కంటి దవాఖాన వైద్యులు సుమారు 75 మందికి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ దీప్, దవాఖాన ఇన్‌చార్జి డాక్టర్ ఉదయ్, నేత్ర వైద్యుడు డేవిడ్ కంటి సేవలు అందించారు. పోగ్రాం కో-ఆర్డినేటర్ ఆంజనేయులుతోపాటు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, రాజేశ్వర్ రావు, సభ్యులు పాల్గొన్నారు.

7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

రెంజల్, ఏప్రిల్ 4: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశం పొందేందుకు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్షలు ఈనెల 7వ తేదీన నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బలరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు https.telangana.cgg.gov.in నుంచి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED TEACHERS

★**WANTED TEACHERS** to teach all subjects from Nursery to X Std E/M Pri-primary 8,000/- to 12,000/- Primary 10,000/- to 14,000/- Upper Primary 11,000/- to 18,000/- High School 15,000/- to 28,000/- Principal 25,000/- 35,000/- Cont:**Liberty High School,** old NGO Colony, Nizamabad, Cell:7993552268
NTZ-324542

CHANGE OF NAME

★**I, PEASARA SAI GNANESHWAR,** R/o. 1-64, New Sangvi Mamda, Adilabad, Nirmal-504 310, TS. Changed My Name as PICHARI SAI GNANESHWAR.
NT-328962

WANTED

★**Wanted Agents, Associates** Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే. ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

CHANGE OF NAME

I, **MARA CHINNA REDDY S/o. MARA NARAYANA,** H.No. 3-106, Kothapally, Mupkal, (D) Nizamabad. Changed my Name as **MARA CHINNAIAH**

CHANGE OF NAME

I, **RANGU CHANDANA W/o. RANGU SHIVA KUMAR GOUD,** H.No. 2-87, Chittapur, (B) Balkonda, (D) Nizamabad. Changed my Name as **RANGU SRILATHA**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆర్మూర్ దవాఖానలో 24 గంటల ప్రసూతి సేవలు

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్4: ఆర్మూర్ ఏరియా దవాఖానలో 24 గంటలు ప్రసూతి సేవలు అందిస్తున్నట్లు డిప్యూటీ డీహెచ్ఎంవో రమేశ్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో డివిజన్ స్థాయి ఆరోగ్య శాఖ అధికారులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి డెలివరీ కోసం గర్భిణులు ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానకు వచ్చేలా సిఫారసు చేయాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సమీక్షలు నిర్వహించి గర్భిణులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ రవి, సీహెచ్‌వో కృష్ణమూర్తి, దవాఖాన వైద్యులు స్రవంతి, అపర్ణ, గీత తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత

ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్న డాక్టర్ ప్రీతి పావని

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్4: పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు అమ్ముతున్న వారికి మామిడిపల్లి బస్తీ దవాఖాన డాక్టర్ ప్రీతి పావని, వైద్య సిబ్బంది గురువారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. డాక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశానుసారం చిరువ్యాపారులు, ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశామని తెలిపారు. ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్పా బయటికి వెళ్లవద్దని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

773 పశువులకు టీకాలు

మాక్లూర్, ఏప్రిల్ 4: మండలంలోని బోర్గాం(కె) గ్రామంలో పశువులకు గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి ఉమాసాహెర్ తెలిపారు. మొత్తం 773 పశువులకు టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో వీఎల్‌వో వినీత, వీఏ అహ్మద్ పాషా, గోపాలమిత్ర సుధీర్, జైల్‌సింగ్, శ్రీను, గంగాధర్, పుష్ప, లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నందిపేట్, ఏప్రిల్ 4 : డొంకేశ్వర్ మండల పరిధిలోని 33 కేవీ నూత్‌పల్లి ఫీడర్ మరమ్మతుల నిమిత్తం తొండాకూర్, డొంకేశ్వర్, నూత్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో అసిస్టెంట్ డివిజన్ ఇంజినీర్ ఎం.అశోక్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

తాత్కాలికంగా చెక్‌పోస్టు ఎత్తివేత

కందకుర్తి అంతర్రాష్ట్ర సరిహద్దులో మూసి ఉన్న తనిఖీ కేంద్రం

రెంజల్, ఏప్రిల్ 4: మండలంలోని కందకుర్తి సమీపంలో అంతర్రాష్ట్ర చెక్ పోస్టును గురువారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎత్తివేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మార్చి 19న పోలీస్, వ్యవసాయ, ఎక్సైజ్, ఫారెస్టు శాఖల సమన్వయంతో నిరంతరంగా తనిఖీలు చేపట్టేందుకు దీనిని ప్రారంభించారు. ఈ చెక్ పోస్టును ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు తాత్కాలికంగా ఎత్తివేయాలని ఉన్నతాధికారుల నుంచి సిబ్బందికి ఆదేశాలు అందాయి. చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహించే వివిధ శాఖల కోసం ఏర్పాటు చేసిన ఫర్నిచర్‌ను తొలగించారు. ఈనెల 18న ఎన్నికల ఎన్నికల నోటిఫికేషన్ రాగానే తిరిగి చెక్‌పోస్టును ప్రారంభిస్తారని ఎస్సై సాయన్న తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వీరశైవ సమాజ్ ప్రతినిధులు

శక్కర్‌నగర్, ఏప్రిల్ 4: బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివమందిరంలో ఏటా నిర్వహించే అఖండ శివనామ సప్తాహకు చెందిన కరపత్రాలను గురువారం సాయంత్రం వీరశైవ సమాజ్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ ఏడు 19వ అఖండ శివనామ సప్తాహం ఈనెల 20వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. వీరశైవ సమాజ్ ప్రతినిధులు వెంకటేశ్వర్‌రావు దేశాయ్, శ్యాంరావు, శివకుమార్ అప్ప తదితరులు మాట్లాడుతూ... వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మహా అన్న ప్రసాదాలు ఉంటాయని వెల్లడించారు.

స్కాలర్‌షిప్‌లను వెంటనే విడ